



కేక్ కట్ చేస్తున్న అంగన్వాడీలు, సిఐటియు నాయకులు

సాయమేదీ లేదు.. ప్రచారం తప్ప..!



ప్రధాన సమస్యల కనీస ప్రస్తావన కరువు
ప్రతిపక్షాలపై ఘాటు విమర్శలు
నిరాశపరచిన ముఖ్యమంత్రి పర్యటన



వైఎస్ఆర్ ఆసరా మెగా చెక్కు విడుదల చేస్తున్న ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి, తదితరులు

ప్రజాశక్తి-అనంతపురం ప్రతినిధి

ముఖ్యమంత్రి వైఎస్.జగన్మోహన్‌రెడ్డి పర్యటన నేపథ్యంలో జిల్లా కరువుపై స్పందిస్తారని అందరూ ఆశించారు. కాని ఈ ప్రస్తావనే లేకుండానే ఆయన పర్యటన సాగింది. వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి చేపట్టిన సంక్షేమ కార్యక్రమాలను వివరిచడంతోపాటు, ప్రతిపక్ష టిడిపి, ఇతర పార్టీలను విమర్శించడంతోనే సరిపోయింది. వైఎస్ఆర్ ఆసరా పథకాన్ని ప్రారంభించేందుకు ముఖ్యమంత్రి వైఎ-ఎస్.జగన్మోహన్‌రెడ్డి మంగళవారం నాడు అనంతపురం జిల్లాకు విచ్చేశారు. ఉరవకొండలో జరిగిన సభలో రాష్ట్ర వ్యాప్తంగా మహిళా సంఘాలకు వైఎస్ఆర్ అసరా పథకం కింద రూ.6394 కోట్లను బటన్ నొక్కి ఆయా సంఘాలకు నగదు బదిలీ చేసే కార్యక్రమాన్ని చేపట్టారు. ఎన్నికల సందర్భంలో సాగిన ఈ యాత్ర పూర్తి స్థాయిలో ప్రచార కార్యక్రమంగానే నడించింది. ప్రత్యేక విమానంలో విజయవాడ నుంచి పుట్టపర్తికి విచ్చేసిన ఆయనకు సత్యసాయి జిల్లా నేతలు అక్కడ ఘనస్వాగతం పలికారు. ఈ సందర్భంగా పుట్టపర్తికి సంబంధించిన టిక్కెట్ల అంశాన్ని ఒకరిద్దరు నేతలు ముందుకు తీసుకురావడంతో ఆయన కొంత అసహనం వ్యక్తం చేసినట్టు సమాచారం. అనంతరం హెలీక్యాప్టర్‌లో ఉరవకొండకు చేరుకున్నారు. ఉరవకొండలో జరిగిన సభలో నియోజకవర్గంకు సంబంధించి కొన్ని సమస్యలను మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వరరెడ్డి ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లారు. వీటిల్లో కొన్నింటినీ వేగవంతంగా అమలు చేస్తామని హామీనిచ్చారు. అంతకు మంచి కొత్త అంశాల ప్రస్తావేది ముఖ్యమంత్రి ప్రసంగంలో లేదు. ప్రధానంగా 2023లో తీవ్రమైన కరువు పరిస్థితులు నెలకొన్నాయి. ఇప్పటికే పంటనష్టం అంచనాలను కూడా ప్రభుత్వం రూపొందించింది. ఈ పరిహారం మంజూరుపై ముఖ్యమంత్రి జిల్లా పర్యటనలో ప్రకటిస్తారని ఆశించారు. కాని కరువు పరిస్థితులకు సంబందించి కనీస ప్రస్తావేది లేదు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల గురించే ఆయన ఎక్కువగా ప్రస్తావించారు. చంద్రబాబు నాయుడుకు మద్దతుగా ఇతర పార్టీల నుంచి కూడా మద్దతును నిలిచే స్టార్ క్యాంపెయినర్లు ఉన్నారని ఆరోపించారు. తనకు ప్రజలే స్టార్ క్యాంపెయినర్లు అంటూ ఒక రకంగా ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభించారు. వైసిపికి మద్దతుగా ప్రభుత్వం ద్వారా లబ్ధిపొందిన ప్రతి ఒక్కరూ ప్రచారం చేయాలని పరోక్షంగా సూచించారు. ఈ కార్యక్రమం అనంతరం వైసిపి నాయకులతో చాలా సమయం గడిపారు. ముందుస్తుగానే పాసులు పొందిన వారు ఆయన్ను కలవడానికి పోటీపడ్డారు. వారందరితోనూ ఆయన కలిశారు. ఈ కార్యక్రమంలో గ్రామీణాభివృద్ధి మంత్రి ముత్యాల నాయుడు, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి ఉషశ్రీచరణ్, విద్యుత్, గనుల శాఖ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, ఎంపీలు తలారి రంగయ్య, గోరంట్ల మాధవ్, ఎమ్మెల్యేలు అనంత వెంకటరామిరెడ్డి, వై.వెంకటరామిరెడ్డి, శంకర నారాయణ, ప్రకాష్‌రెడ్డి, ఎమ్మెల్సీలు శివరామిరెడ్డి, మంగమ్మ, జిల్లా పరిషత్ ఛైర్ పర్సన్ బోయ గిరిజమ్మ, జిల్లా కలెక్టరు గౌతమి తదితరులు పాల్గొన్నారు.

జగన్ చెప్పాడంటే.. చేస్తాడంతే...

ప్రజాశక్తి ఉరవకొండ

సిఎం జగన్మోహన్‌రెడ్డి చెప్పాడంటే చేస్తాడంతేనని మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వరరెడ్డి అన్నారు. మంగళవారం ఉరవకొండలో నిర్వహించిన వైస్సార్ ఆసరా కార్యక్రమంలో సిఎం జగన్మోహన్‌రెడ్డి పాల్గొన్నారు. ఈ సభలో ఆ పార్టీ నియోజకవర్గ సమన్వయకర్త, మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి మాట్లాడారు. సిఎం జగన్ చెప్పితే చేస్తాడంతేనని అన్నారు. ఈ రోజు రాష్ట్రమంతా మన ఉరవకొండ వైపు చూస్తోందని మహిళా సంఘాల సభ్యులు ఎంతో ఆనందంగా ఎదురు చూస్తున్నారని అన్నారు. తాను ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో అసెంబ్లీలో ఇన్‌పుట్ సబ్సిడీపై మాట్లాడానని చెప్పారు. ఆసమయంలో సిఎంగా ఉన్న చంద్రబాబు అది కిరణ్ కుమార్ రెడ్డి ప్రభుత్వం చేసిన అప్పు అని, తాము ఇవ్వమని అన్నారని అన్నారు. అయితే వైసిపి ప్రభుత్వంలో సిఎం జగన్మోహన్‌రెడ్డి జగన్ మాత్రం మహిళల రుణాలకు సంబంధించి రూ. 25 వేల కోట్లను ఇచ్చారని అన్నారు. వైసిపి ప్రభుత్వంలో అర్హత ఉంటే చాలు పథకాలు అందుతున్నాయని అన్నారు. స్థానిక ఎమ్మెల్యే పయ్యావుల కేశవ్ అనుసరిస్తున్న విధానాలను ఈసందర్భంగా ఎండగట్టారు. నాలుగున్నరేళ్ళుగా ప్రజలకు ముఖం చూపకుండా సైబీరియా నుంచి వలస పక్షులు వచ్చినట్లు ఎన్నికలప్పుడు ఇక్కడికి వచ్చి దండాలు పెడతాడని ఎద్దేవా చేశారు. ఈసందర్భంగా నియోజకవర్గంలోని సమస్యలను సభలో ప్రస్తావించిన విశ్వేశ్వరరెడ్డి ఆ సమస్యలను పరిష్కరించాలని సభాముఖంగా ముఖ్యమంత్రికి విన్నవించారు.

నియోజకవర్గానికి వరాల జల్లు : ఉరవకొండ నియోజకవర్గానికి రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి వరాల జల్లు కురిపించారు.మంగళవారం వైస్సార్ ఆసరా కార్యక్రమంలో పార్టీ నియోజకవర్గ సమన్వయకర్త వై.విశ్వేశ్వరరెడ్డి సిఎం దృష్టికి పలు సమస్యలు తీసుకెళ్ళగానే వాటిని అక్కడి అక్కడే ఆమోదించారు. వీటిలో ముంపునకు గురైన బెలుగుప్ప మండలం జీడిపల్లి గ్రామ పునర్నిర్మించడానికి అవరమయ్యే చర్యలు వెంటనే చేపట్టాలని అధికారులను ఆదేశించారు.ఆర్అండ్ఆర్ ప్యాకేజీ కింద ముంపు గ్రామాన్ని రూ.88 కోట్లతో ఆదుకోకున్నట్లు తెలిపారు.హంద్రీనీవా సుజల స్రవంతిలో భాగంగా 75 వేల ఎకరాలకు సాగునీరు అందించేందుకు మిగిలి ఉన్న డిస్ట్రిబ్యూటరీ పనులకు రూ.68 కోట్లు మంజురుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. దీంతో పాటు పెన్నహెూబిళంలో బీసీ బాలుర రెసిడెన్షియల్ స్కూలు నిర్మాణానికి రూ.33 కోట్లు మంజురు చేస్తున్నట్లు తెలిపారు. ఉరవకొండ, గుంతకల్లు నియోజకవర్గాల్లో 12 మైనర్ ఇరిగేషన్ ట్యాంకుల నిర్మాణానికి రూ.20 కోట్లు మంజురు చేస్తున్నట్లు సిఎం జగన్మోహన్ రెడ్డి వెల్లడించారు.దీంతో 210 కోట్ల రూపాయలు పనులకు ముఖ్యమంత్రి ఆమోదించినట్లు అయ్యింది. దీనిపై విశ్వేశ్వరరెడ్డి జగన్‌కు కృతజ్ఞతలు తెలిపారు

మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వర్‌రెడ్డి



బహిరంగసభలో మాట్లాడుతున్న విశ్వేశ్వరరెడ్డి

అలుపెరుగని పోరాటంతోనే డిమాండ్ల సాధన

ప్రజాశక్తి పుట్టపర్తి రూరల్

అంగన్వాడీల 42 రోజుల అలుపెరిగిన పోరాటం వలన డిమాండ్ల సాధన సాధ్యమైందని సిఐటియు నాయకులు పేర్కొన్నారు. మంగళవారం స్థానిక ఆర్డీవో కార్యాలయం వద్ద పుట్టపర్తి ప్రాజెక్టు సంబంధించి విజయోత్సవ సభ నిర్వహించా రు. కేక్ కోసి సంబరాలు జరుపుకొన్నారు. ఈ కార్యక్రమానికి సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఈఎస్. వెంకటేష్ సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఇంతియాజ్ మాట్లాడుతూ 42 రోజులు పాటు విరోచిత పోరాటాల ఫలితంగా ప్రభుత్వం దిగివచ్చి అంగన్వాడీ సమస్యలకు సానుకూలంగా స్పందించిందన్నారు. అందుకు ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు. సమ్మెలో పాల్గొని మద్దతు తెలియజేసిన కార్మిక, ప్రజా, మహిళా సామాజిక సంఘాలకు, వివిధ రాజకీయ పార్టీలకు, మీడియాకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు బ్యాళ్లఅంజి, అంగన్వాడీ పుట్టపర్తి ప్రాజెక్ట్ అధ్యక్ష కార్యదర్శులు సుజాత, నాగమణి, కోశాధికారి మంజుల, ప్రాజెక్ట్ లీడర్లు శ్రావణి, శ్రీదేవి, ఉష, షర్మిల తదితరులు పాల్గొన్నారు.



సత్తెమ్మ గుడి వద్ద బస్సు కోసం వేచి ఉన్న విద్యార్థినులు

సిఎం పర్యటనతో విద్యార్థులకు ఇక్కట్లు

ప్రజాశక్తి-పుట్టపర్తి అర్బన్

సిఎం జగన్ అనంతపురం జిల్లా పర్యటనలో భాగంగా సత్యసాయి జిల్లాలో పలు విద్యాలయాల బస్సులతో పాటు ఆర్టీసీ బస్సులను కేటాయించడం వల్ల మంగళవారం విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. సిఎం పర్యటన సందర్భంగా మహిళా సంఘాల సభ్యులను ఉరవకొండకు తరలించడానికి జిల్లాలోని పలు విద్యాసంస్థలకు చెందిన బస్సులను తీసుకెళ్లారు. దీంతో రోజూ పాఠశాల బస్సుల్లో వెళ్లే విద్యార్థులు వారి వారి స్టాప్‌లలో వేచి ఉండాల్సి వచ్చింది. చివరకు చాలామంది విద్యార్థులు ఆటోలు, ద్విచక్ర వాహనాల్లో పాఠశాలకు చేరుకున్నారు. సాయంత్రం కూడా తిరిగి ఇంటికి వెళ్లడానికి బస్సు సౌకర్యం లేక నానా ఇబ్బందులు పడ్డారు.

'బత్తల' ఇంటికి మంత్రి పెద్దిరెడ్డి

ప్రజాశక్తి - కదిరి టౌన్

వైసిపిలోని అసంతృప్త నాయకులను బుజ్జగించే ప్రక్రియలో భాగంగా వైసిపి రీజినల్ కోర్డినేటర్, మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి మంగళ వారం కదిరి కుమ్మర వాండ్లపల్లిలోని డా.బత్తల హరిప్రసాద్, వైసిపి రాష్ట్ర బిఇ విభాగం ఉపాధ్యక్షులు బత్తల వెంకటరమణ ఇంటికి వెళ్లారు. ముందుగా మంత్రికి బత్తల వెంకటరమణ, బత్తల హరిప్రసాద్ పూలమాలలు, మేళతాళాలతో ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం మంత్రి బత్తలతో సమావేశమై వైసిపి అభ్యర్థి గెలుపునకు కృషి చేయాలని, భవిష్యత్తులో సముచిత స్థానం కల్పిస్తామని భరోసా ఇచ్చారు. అంతకుముందు నియోజకవర్గంలోని వైసిపి శ్రేణులు పెద్దఎత్తున బత్తల హరిప్రసాద్ ఇంటికి చేరుకున్నారు. అందరికీ భోజనం సదపాయం కల్పించారు.



'బత్తల' ఇంటిలో వైసిపి నాయకులతో మంత్రి పెద్దిరెడ్డి

వైసిపి ప్రభుత్వాన్ని గద్దె దింపుదాం : పల్లె



జయహో బిసి కార్యక్రమంలో పాల్గొన్న మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డి, తదితరులు

ప్రజాశక్తి-నల్లమాడ

రాబోయే ఎన్నికల్లో బిసి వర్గాలు వైసిపి ప్రభుత్వాన్ని ఇంటికి పంపించడం ఖాయమని పుట్టపర్తి నియోజకవర్గ టిడిపి ఇన్‌ఛార్జి పల్లె రఘునాథ్‌రెడ్డి పేర్కొన్నారు. స్థానిక టిడిపి కార్యాలయంలో మంగళవారం ఏర్పాటు చేసిన జయహో బిసి సభలో పల్లె మాట్లాడారు. ఎన్టీఆర్, చంద్రబాబు కృషితో బిసిలకు దక్కిన అనేక చట్టాలు, రిజర్వేషన్లను సిఎం జగన్ తగ్గించి బిసిల ద్రోహిగా మారాడన్నారు. ఎన్నికల కోసమే వైసిపి ఎమ్మెల్యే బూటకపు పాదయాత్ర చేపట్టారన్నారు. సొంత పార్టీ నాయకులతోనూ ఎమ్మెల్యే భూ కమీషన్లు తీసుకున్నారని ఆరోపించారు. జిల్లా ప్రధాన కార్యదర్శి అంబికా లక్ష్మీనారాయణ మాట్లాడుతూ సిఎం జగన్ బిసిలకు తీరని అన్యాయం చేశారన్నారు. రాష్ట్ర అభివృద్ధి కుండుపడిందన్నారు. బిసిలు ఏకతాటిపైకి వచ్చి టిడిపికి మద్దతుగా నిలవాలని కోరారు. జనసేన నాయకులు పత్తి చంద్రశేఖర్ అబ్దుల్లా మాట్లాడుతూ టిడిపి, జనసేన నాయకత్వాన్ని ప్రజలు కోరుకుంటున్నారన్నారు. సదస్సులో మండల కన్వీనర్ శివశంకర్, నాయకులు బోయ రామాంజనేయులు, సామకోటి ఆదినారాయణ, పల్లపు రవీంద్ర, పార్థసారథిరెడ్డి, అరుణ్‌కుమార్, అంజనప్ప, వలిపి సోమశేఖర్, శ్రీనివాసరెడ్డి, శ్యామ్‌బాబు, కృష్ణారెడ్డి, వలిపి శ్రీనివాసులు, జయచంద్ర, సుధాకర్, జాకీర్, బ్రహ్మానందరెడ్డి, సలాంఖాన్, మంజునాథరెడ్డి, అబ్బాస్‌ఖాన్, బాబావలి, రమణ, డాక్టర్ నాగభూషణ్, బొమ్మయ్య, శ్రీరామ్‌రెడ్డి, పుల్లప్ప, పరిమళ, వెంకటలక్ష్మి, నళిని పాల్గొన్నారు.

మరోమారు వైసిపిని ఆశీర్వదించండి : ఎమ్మెల్యే

ప్రజాశక్తి-ఓబుళదేవరచెరువు

వచ్చే ఎన్నికల్లో మరోమారు వైసిపిని ప్రజలు ఆశీర్వదించాలని ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి కోరారు. పాదయాత్రలో భాగంగా 5వ రోజైన మంగళవారం ఎమ్మెల్యే మండల పరిధిలోని బాలప్పగారి పల్లి, తెల్లవారిపల్లి, అచ్చుమియపల్లి రోడ్డు, కాటంరెడ్డిపల్లి, కమ్మవారిపల్లి, నవాబుకోట, కొండకమర్ల మీదుగా ముందుకుసాగారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ సిఎం జగన్ ఎపిని అభివృద్ధి బాటలో నడిపిస్తు న్నారన్నారు. ప్రజల సంక్షేమం, రాష్ట్ర అభివృద్ధి జగన్‌తోనే సాధ్యమన్నారు. హంద్రీనీవా సుజల స్రవంతి ఎత్తిపోతల పథకం ద్వారా నియోజకవర్గంలోని చెరువులను నీటితో నింపడమే పాదయాత్ర ఉద్దేశ్య మన్నారు. పాదయాత్రలో ఎంపీపీ పర్వీన్‌బాను, జడ్పిటిసి కుర్లి దామోదర్ రెడ్డి, టౌన్ కన్వీనర్ కోళ్ల కృష్ణారెడ్డి, మండల కన్వీనర్ రాజు నాయుడు, మార్కెట్ యార్డ్ ఛైర్మన్ శ్రీనివాసులు, లక్ష్మిరెడ్డి, షామీర్‌బాషా, రఫీక్, మజీద్, గోవిందు, భాస్కర్‌రెడ్డి, వైసిపి ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



పాదయాత్రలో ఎమ్మెల్యే శ్రీధర్‌రెడ్డి, తదితరులు

పుట్టపర్తి వైసిపిని వీడని అసమ్మతి లొల్లి

సిఎం జగన్ సమక్షంలో మరోసారి విభేదాలు బహిర్గతం
బుజ్జగించే ప్రయత్నం చేసిన అధినేత

ప్రజాశక్తి-పుట్టపర్తి క్రైమ్

పుట్టపర్తి వైసిపిలో అసమ్మతి లొల్లి అప్పుడిప్పుడే వీడేలా లేదు. అనంతపురం జిల్లాలోని ఉరవకొండ పర్యటనలో భాగంగా మంగళవారం పుట్టపర్తి విమానాశ్రయం చేరుకున్న సిఎం జగన్‌కు స్వాగతం పలికే సందర్భంలో మరోసారి పుట్టపర్తి నియోజకవర్గ వైసిపి నాయకుల మధ్య విభేదాలు బహిర్గతమయ్యాయి. కీలక నేతలు ఎడమొహం పెడమొహంగా ఎవరికివారు ఉండిపోయారు. పరిస్థితిని గమనించిన అధినేత జగన్ సర్దుకుపోవాలని సూచించినా అసమ్మతి నేతలు ససేమిరా అన్నారు. ఈ క్రమంలో సిఎం జగన్ సీఈసీ సభ్యులు కొత్తకోట సోమశేఖర్‌రెడ్డి గడ్డం పట్టుకుని బుజ్జగించే ప్రయత్నం చేసినా ఆయన పంతం వీడలేదు. ఎమ్మెల్యే శ్రీధర్‌రెడ్డికి కాకుండా వేరే ఎవరికీ పుట్టపర్తి టికెట్ ఇచ్చినా నియోజకవర్గంలో వైసిపిని గెలిపించుకుంటామని, శ్రీధర్‌రెడ్డికి మాత్రం సహకరించే పరిస్థితి లేదని అధినేత ఎదుటే నిర్మొహమాటంగా చెప్పేశారు. దీంతో జగన్ పుట్టపర్తి వ్యవహారం చక్కబెట్టే బాధ్యతను పక్కనే ఉన్న మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డికి అప్పగించారు. స్వయంగా అధినేత సర్ధి చెప్పే ప్రయత్నం చేసినా అసమ్మతి రాగం తొలగకపోవడంతో ప్రస్తుతం పుట్టపర్తి టికెట్ వ్యవహారం వైసిపికి తలనొప్పిలా మారేలా కనిపిస్తోంది.



విమానాశ్రయం వద్ద నాయకులతో మాట్లాడుతున్న సిఎం జగన్

జిల్లాలో ఆసరా కింద రూ. 215.63 కోట్ల లబ్ధి

కలెక్టర్ అరుణ్ బాబు

ప్రజాశక్తి పుట్టపర్తి అర్బన్

సత్య సాయి జిల్లా వ్యాప్తంగా వైయస్సార్ ఆసరా పథకం క్రింద రూ. 215.63 కోట్లు మంజూరు అయినట్లు కలెక్టర్ అరుణ్ బాబు తెలిపారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అనంతపురం జిల్లాలోని ఉరవకొండ నుంచి బటన్ నొక్కి ఈ నిధులను విడుదల చేశారు. ఈ నేపథ్యంలో పుట్టపర్తి కలెక్టర్ కార్యాలయంలో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. కార్యక్రమంలో కలెక్టర్‌తో పాటు జిల్లా వ్యవసాయ సలహా మండలి ఛైర్మన్ ఆవుటాల రమణారెడ్డి, మున్సిపల్ ఛైర్మన్ ఓబుళపతి, పుడా ఛైర్‌పర్సన్ లక్ష్మీనరసమ్మ, డిఆర్‌డిఎ పీడీ నరసయ్య, మహిళా సంఘ సభ్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వైఎస్ఆర్ ఆసరా పథకం కింద నాలుగవ విడతలో భాగంగా జిల్లాలో 28,127 మహిళా సంఘాలలోని 2,77,671 మంది సభ్యులకు రూ. 215.63 కోట్లు లబ్ధి చేకూరిందన్నారు. వైయస్సార్ ఆసరా పథకం ద్వారా మహిళా సాధికారిక మరింత మెరుగుపడి గ్రామీణ పట్టణ ప్రాంతాలలోని సంఘాలలోని మహిళల ఆర్థిక పురోగతికి దోహదపడుతుందన్నారు. ప్రభుత్వం అందిస్తున్న ఈ ఆర్థిక సహాయాన్ని లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ సందర్భంగా మహిళా సంఘాల ప్రతినిధులు మాట్లాడుతూ వరుసగా నాలుగో విడత నిధులు విడుదల చేయడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. అనంతరం కలెక్టర్ ప్రజా ప్రతినిధులు మెగా చెక్కును లబ్ధిదారులకు అందజేశారు.



మెగా చెక్కును అందజేస్తున్న కలెక్టర్, తదితరులు

ఒపిఎస్ సాధనకు 28న చలో రాజమండ్రి : యుటిఎఫ్

ప్రజాశక్తి-కదిరి టౌన్

ఉపాధ్యాయ సమస్యలు, ఓల్డ్ పెన్షన్ స్కీం అమలు కోసం ఈ నెల 28వ తేదీ చేపట్టనున్న 'చలో రాజమండ్రి' కార్యక్రమాన్ని దిగ్విజయం చేయాలని యుటిఎఫ్ జిల్లా కోశాధికారి డి.శ్రీనివాసులు, జిల్లా కార్యదర్శి చెన్నూర్ తాహెర్ వలి, వైవి సుబ్బారెడ్డి, జిల్లా ఆడిట్ కమిటీ సభ్యులు మల్లికార్జున, సిపిఎస్ సబ్ కమిటీ కన్వీనర్ సునీల్ కుమార్ తెలిపారు. వారు మాట్లాడుతూ అన్ని మండలాల నుంచి ఉపాధ్యాయులందరూ పాల్గొనాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మండలాల యుటిఎఫ్ అధ్యక్ష, ప్రధాన ప్రధాన కార్యదర్శులు వి.సంతోష్‌కుమార్, ఖాజామొహిద్దీన్, మనోహర్, మధుసూదన్, రమణనాయక్, ఖాదర్‌బాషా, బాలాజీనాయక్, రామసుబ్బయ్య, నాగరాజునాయక్, నాగరాజు, హనీఫ్, రామ్మోహన్, ఫయాజ్, ఇర్ఫాన్, బ్రహ్మ, రమేష్, శివ పాల్గొన్నారు.



సంఘీభావ అభివారం చేస్తున్న నాయకులు

అంగన్వాడీల విజయోత్సవ సంబరాలు

ప్రజాశక్తి-కదిరి అర్బన్

42 రోజుల అంగన్వాడీల సమ్మె విజయవంతం కావడంతో కదిరి ప్రాజెక్ట్ అంగన్వాడీలు స్థానిక ఎన్జీవో హోంలో విజయోత్సవ సభ నిర్వహించారు. కేక్ కట్ చేసి ఆనందం వ్యక్తం చేశారు. ముందుగా సమ్మెలో ప్రాణాలు కోల్పోయిన అంగన్వాడీ కార్యకర్తలు, ఆయాలకు సంతాపం తెలిపారు. వారు మాట్లాడుతూ అలుపెరుగని పోరాట పటిమతో తమ డిమాండ్లు సాధించుకున్నామన్నారు. ఈ సమ్మె చరిత్రలో నిలిచిపోతుందన్నారు. ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలని కోరారు. కార్యక్రమంలో యూనియన్ నాయకురాళ్లు మాబున్నీసా, లక్ష్మీదేవి, సుజాత, సువర్ణ, చంద్రకళ, వకుల, హేమలత, భారతి, సిఐటియు నాయకులు జివిఎ.నరసింహులు, జగన్మోహన్, ముస్తాక్, రామ్మోహన్, ఫాజిల్, నారాయణ, ఎస్ఎఫ్ఐ నాయకులు బాబ్జాన్, తదితరులు పాల్గొన్నారు.

పరిగి : అంగన్వాడీ సిబ్బంది ఎవరూ అధైర్యపడి పనిచేయాల్సిన అవసరం లేదని సిఐటియు అండగా ఉంటుందని మండల నాయకుడు లింగారెడ్డి పలికారు. ఈ నెల 24న రాష్ట్ర బంద్‌కు పిలుపునిచ్చిన తరుణంలో రాష్ట్ర ప్రభుత్వం స్పందించి హామీల అమలుకు అంగీకరించడాన్ని అంగన్వాడీ వర్కర్లు స్వాగతించారు. ముందును అంగన్వాడీలకు ఎటువంటి సమస్య ఎదురైనా సిఐటియు ముందుంటుందని లింగారెడ్డి కార్మికులకు భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో సెక్టార్ నాయకురాలు పద్మ పాల్గొన్నారు.

బత్తలపల్లి : సిఐటియు ఆధ్వర్యంలో సుదీర్ఘ పోరాటం ద్వారా డిమాండ్లు నెరవేర్చుకున్నామని సిఐటియు జిల్లా శ్రామిక మహిళా కన్వీనర్ దిల్షాద్ పేర్కొన్నారు. ఈ మేరకు స్థానిక తహశీల్దార్ కార్యాలయం ముందు అంగన్వాడీలు విజయోత్సవ సంబరాలు చేసుకున్నారు. సిడిపిఓ స్వర్ణలత కేక్ కట్ చేసి అందరికి విద్యుల్లేక రీ జాయిన్ చేసుకున్నారు. కార్యక్రమంలో సిఐటియు మండల ప్రధాన కార్యదర్శి వాసంతి, సెక్టార్ లీడర్లు వసంత, రజిత, పుష్పలత, క్రిష్ణవేణి, శివమ్మ, సున్నిపేగం, జయసుధ, అరుణ, భాగ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు


పెనుకొండలో కేక్ కట్ చేసి సంబరాలు చేసుకుంటున్న అంగన్వాడీలు, సిఐటియు నాయకులు

ఓబులదేవరచెరువు : సమ్మె ద్వారా ప్రభుత్వం మెడలు వంచి విజయం సాధించిన అంగన్వాడీలను సిఐటియు జిల్లా అధ్యక్షులు లక్ష్మీనారాయణ, శ్రీరాములు అభినందించారు. స్థానిక ఐసిడిఎ కళాశాలలో అంగన్వాడీలు కేక్ కట్ చేశారు. కార్యక్రమంలో రంగమ్మ, మణిమాల, కిష్టమ్మ, ఆదిలక్ష్మి, షమీం, కమలమ్మ, వరలక్ష్మి, అరుణమ్మ, ఆశీర్వాదమ్మ, జయమ్మ, అనసూయ, సుకన్య, సుజాత, స్వర్ణ, మేరీ సుజాత, విమలమ్మ పాల్గొన్నారు.


చిలమత్తూరులో విజయోత్సవ సంబరాల్లో పాల్గొన్న అంగన్వాడీలు, సిఐటియు నాయకులు

చిలమత్తూరు : అంగన్వాడీల సిఐటియు ఆధ్వర్యంలో కేక్ చేసి సంబరాలు చేసుకున్నారు. ఇది అంగన్వాడీల విజయం అని, ఈ పోరాటం చరిత్రలో నిలిచిపోతుందని సిఐటియు నాయకులు ప్రవీణ్ కుమార్, వెంకటేష్, శోభమ్మ తెలిపారు. కార్యక్రమంలో లక్ష్మీనారాయణ, రామచంద్ర, అంగన్వాడీలు పాల్గొన్నారు.

సిఐటియు పోరాట ఫలితమే..

పెనుకొండ : సిఐటియు పోరాటంతోనే అంగన్వాడీల సమస్యలు పరిష్కారమయ్యాయని సిఐటియు జిల్లా కార్యదర్శి రమేష్ పేర్కొన్నారు. చర్చలు సఫలం కావడంతో మంగళవారం పట్టణంలోని తహశీల్దార్ కార్యాలయం వద్ద అంగన్వాడీలు విజయోత్సవ సభ నిర్వహించారు. ముందుగా కేక్ కట్ చేసి మిఠాయిలు తినిపించారు. రమేష్ మాట్లాడుతూ సమస్యలు ఉన్నంతకాలం ఉద్యమాలు ఉంటుందని, పోరాటాల ద్వారానే సమస్యలు పరిష్కారం అవుతాయన్నారు. కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు హరి, సిఐటియు మండల కార్యదర్శి బాబావలి, తిప్పన్న, వ్యవసాయ కార్మిక సంఘం మండల ప్రధాన కార్యదర్శి పెద్దన్న, జిల్లా సహాయ కార్యదర్శి గంగాధర్, జిల్లా కమిటీ సభ్యులు వెంకటరాముడు, నారాయణ, అంగన్వాడీ వర్కర్స్ యూనియన్ ప్రాజెక్ట్ అధ్యక్ష, కార్యదర్శులు జయమ్మ, బావమ్మ, సెక్టార్ లీడర్లు వరలక్ష్మి, పార్వతమ్మ, అనిత, శ్యామలగౌరి, లక్ష్మీదేవి పాల్గొన్నారు.

లేపాక్షి : అంగన్వాడీ సిబ్బంది కేక్ కట్ చేసి స్వీట్లు పంచి పెట్టి సంబరాలు చేసుకున్నారు. కార్యక్రమంలో ధనమ్మ, ప్రవీణ్‌కుమార్, నరసింహప్ప, శ్రీదేవి, శశికళ, భాగ్యమ్మ, రత్నమ్మ పాల్గొన్నారు.

నల్లచెరువు : అంగన్వాడీ కార్యకర్తలు, ఆయాలు, సిఐటియు నాయకులతో కలిసి కేక్ కట్ చేసి విజయోత్సవ సంబరాలు నిర్వహించారు. కార్యక్రమంలో సిఐటియు మండల అధ్యక్షుడు రామకృష్ణ, రైతు సంఘం వి.వి. రమణ,శివన్న, శ్రీరాములు, వ్యవసాయ కార్మిక సంఘం రమేష్, అంగన్వాడి నాయ కులు పద్మావతి, సరస్వతి, వివిధ గ్రామాలకు చెందిన అంగన్వాడీ కార్యకర్తలు ఆయాలు పాల్గొన్నారు.


నల్లచెరువులో విజయోత్సవ ర్యాలీ నిర్వహిస్తూ..


లేపాక్షిలో కేక్ కట్ చేస్తున్న అంగన్వాడీలు, సిఐటియు నాయకులు

విమానాశ్రయంలో ముఖ్యమంత్రికి ఘన స్వాగతం

ప్రజాశక్తి-పుట్టపర్తి రూరల్

అనంతపురం జిల్లా ఉరవకొండ పర్యటనలో భాగంగా మంగళవారం సిఎం జగన్ గన్నవరం నుంచి ప్రత్యేక విమానంలో ఉదయం 10 గంటలకు పుట్టపర్తి విమానాశ్రయం చేరుకోగా ఘన స్వాగ తం లభించింది. సిఎంకు కలెక్టర్ పి.అరుణ్ బాబు, ఎస్పీ మాధవరెడ్డి, జెసి అభిషేక్‌కుమార్, ఆర్డీవో భాగ్యరేఖ, మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, ఎమ్మెల్యేలు శ్రీధర్‌రెడ్డి, కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి, కేతిరెడ్డి పెద్దారెడ్డి, తిప్పేస్వామి, సత్యసాయి ట్రస్ట్ ప్రతినిధి చలం, వ్యవసాయ సలహా మండలి ఛైర్మన్ ఎ.రమ ణారెడ్డి, ఎంపిపి ఏవి రమణారెడ్డి, పుట్టపర్తి మున్సిపల్ ఛైర్‌పర్సన్ టి.ఓబుళపతి, పుడా ఛైర్మన్ లక్ష్మీ నరసమ్మ, ఎపి ఆగ్రోస్ డెవలప్మెంట్ ఛైర్మన్ నవీన్‌నిశ్చల్, హిందూపురం మున్సిపల్ ఛైర్‌పర్సన్ ఇంద్రజ, వైసిపి నేత టిఎన్ దీపక్, తదితరులు పూలబొకేలు అందజేసి ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం ముఖ్యమంత్రి ప్రత్యేక హెలికాప్టర్‌లో ఉరవకొండకు బయల్దేరి వెళ్లారు.


సిఎం జగన్‌కు పూలబొకే అందజేస్తున్న ఎస్పీ

సిఎం జగన్‌కు వీడ్కోలు పలికిన కలెక్టర్, ఎస్పీ

ఉరవకొండ పర్యటన అనంతరం తిరుగు ప్రయాణంలో సత్యసాయి విమానాశ్రయంలో సిఎం జగన్‌కు కలెక్టర్ పి.అరుణ్ బాబు, ఎస్పీ ఎస్వీ మాధవరెడ్డి, మంత్రి పెద్దిరెడ్డి, ఎంపిలు మిథున్‌రెడ్డి, గోరంట్ల మాధవ్, ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి, ఎమ్మెల్సీ ఇక్బాల్, ప్రజాప్రతినిధులు పోలీస్ అధికారులు ఘనంగా వీడ్కోలు పలికారు.

పకడ్బందీగా రిపబ్లిక్ డే వేడుకల ఏర్పాట్లు : జెసి

ప్రజాశక్తి-పుట్టపర్తి అర్బన్

గణతంత్ర దినోత్సవ వేడుకల ఏర్పాట్లను పకడ్బందీగా చేయాలని జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్ అధికారులను ఆదేశించారు. గణతంత్ర దినోత్సవం వేడుకల ఏర్పాట్లపై మంగళవారం జెసి కలెక్టరేట్‌లో సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ తమకు అప్పగించిన బాధ్యతలను సక్రమంగా నిర్వర్తించాలని సూచించారు. ఈ ఏడాదిలో జిల్లాలో సాధించిన ప్రగతి విశేషాలను తెలియజేస్తూ శకటాలు ప్రదర్శించాలన్నారు. మెరుగైన సేవలు అందించిన అధికారులు, సిబ్బందికి ప్రశంసా పత్రాలు అందజేస్తామన్నారు. కావున ఆయా కార్యాలయా ల అధికారులు ఎంపిక చేసిన వారి వివరాలను త్వరగా వీఆర్వోకు పంపించాలని ఆదేశించారు. కార్యక్రమంలో డిఆర్ఒ కొండయ్య, ఆర్డీఓ భాగ్యరేఖ పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న జెసి అభిషేక్ కుమార్

శ్రీవారి 'క్షీరతీర్థం'ను పరిరక్షించుకుందాం

ప్రజాశక్తి-కదిరి టౌన్

పట్టణంలోని కదిరి-హిందూపురం ప్రధాన రహదారిలో ఉన్న ఖాద్రీ లక్ష్మీనరసింహ స్వామి వారి అతి పురాతనమైన క్షీరతీర్థం (పాలబావి) ను పరిరక్షించుకుందామని నియోజకవర్గం జనసేన పార్టీ ఇన్‌ఛార్జి భైరవ ప్రసాద్ భైరవ ప్రసాద్ పిలుపునిచ్చారు. జనసేన పార్టీ ఆధ్వర్యంలో మంగళవారం పాలబావిని సందర్శించారు. వారు మాట్లాడుతూ భక్తుల మనోభావాలు దెబ్బతినకుండా రోడ్డు విస్తరణ లో మార్పులు చేసి పాలబావిని పరిరక్షించాలన్నారున. కార్యక్రమంలో నాయకులు మంచి శివ శంకర్, గవ్వల శ్రీనివాసులు, చిన్నపరెడ్డి కాకర్ల రామచంద్ర, సాకే రవికుమార్, లక్ష్మణ, రాజేంద్ర, అంజిబాబు, చెక్క రమణ, కిన్నెర మహేష్, హరిబాబు, గంగరాజు, రాజ, అరవింద్, దినేష్, అనిల్, శివారెడ్డి, నరసింహులు, గోపి , సుధాకర్, ప్రభాస్ పాల్గొన్నారు.


శ్రీవారి క్షీరతీర్థంను పరిశీలిస్తున్న జనసేన నాయకులు

పల్లె ఆధ్వర్యంలో జయహో బిసి ర్యాలీ

నల్లమాడ : మండల పరిధిలోని ఎర్రవంకపల్లిలో మంగళవారం మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డి ఆధ్వర్యంలో బైక్ ర్యాలీని ప్రారంభించారు. అంతకుముందు ఎర్రవంకపల్లిలో టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ బాబు జన్మదినం సందర్భంగా కేక్ కట్ చేశారు. నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులకు మిఠాయిలు పంచి పెట్టారు. అనంతరం బైక్ ర్యాలీ ఎర్రవంకపల్లి, కొత్తపల్లితండా, రెడ్డిపల్లి, పాత బత్తలపల్లి, చంద్రాయునిపల్లి, నల్లగొండ, ఎనుములవారిపల్లి, గట్టు క్రాస్ మీదుగా పులగంపల్లి, ధోనికోట, చెర్లోపల్లి, కురుమల, గంగాపురం, చౌటుకొండపల్లి, ఎద్దుల వాండ్లపల్లి తండా మీదుగా నల్లమాడ మెయిన్ రోడ్డు బడవాండ్లపల్లి బాసంవారిపల్లి క్రాస్ వరకూ సాగింది.

టిడిపిలో పలువురు చేరిక

జయహో బిసి సదస్సులో బుక్కపట్నం మండలం గసికవారిపల్లికి చెందిన 7 వైసిపి కుటుంబాలు టిడిపి నాయకులు రమేష్,వాల్మీకి గంగాధర్ ఆధ్వర్యంలో పల్లె రఘునాథరెడ్డి సమక్షంలో టిడిపిలో చేరాయి. టిడిపిలో చేరిన రమణ, హరి, సోమశేఖర్, ముని, తిరుపాలుకు పల్లె టిడిపి వేసి ఆహ్వానించారు.

గ్రామాల్లో ఉషశ్రీ చరణ్‌రెడ్డి ప్రచారం

గోరంట్ల రూరల్ : మండల పరిధిలోని గౌనివారిపల్లి పంచాయతీ గౌనివారిపల్లి, శీనపల్లి, కమ్మలవాండ్లపల్లి, భగవం తంపల్లి, చెట్లమొరంపల్లి గ్రామాల్లో మంగళవారం మంత్రి ఉషశ్రీచరణ్ భర్త చరణ్‌రెడ్డి ముమ్మరంగా ప్రచార కార్యక్రమం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ సిఎం జగన్ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధిని చూసి ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి పెనుకొండ నియోజకవర్గ అభ్యర్థి ఉషశ్రీచరణ్‌ని గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో ఎంపిటిసి సునంద విజయసింహారెడ్డి, ఉప సర్పంచి రాజారెడ్డి, గోవిందరెడ్డి, పాటూరి శంకర్ రెడ్డి, సింగిల్ విండో అధ్యక్షులు రఘురాంరెడ్డి, వెంకట శివారెడ్డి, హరినాథ్ రెడ్డి, గంపల రమణారెడ్డి, అగ్రి ఛైర్మన్ పోతుల రామకృష్ణారెడ్డి, వైస్ ఎంపిపి నాగభూషణ్‌రెడ్డి, మండల కన్వీనర్ లక్ష్మీనరసప్ప, పట్టణ కన్వీనర్ ధనారెడ్డి, మల్లెల ఆచారి, నాగరాజు, సాయి పాల్గొన్నారు.

రహదారుల అభివృద్ధిలో ప్రభుత్వం విఫలం

కొత్తచెరువు : గ్రామీణ ప్రాంతాల రహదారులను అభివృద్ధి చేయడంలో వైసిపి ప్రభుత్వం పూర్తిగా విఫలమైం దని టిడిపి జిల్లా అధికార ప్రతినిధి ఎస్.శ్రీనివాసులు, మండల కన్వీనర్ రామకృష్ణ, శ్రీనివాసులు, కాంట్రాక్టర్ లక్ష్మీనారాయణ విమర్శించారు. మండల పరిధిలోని ఇరగంపల్లి నుంచి తలమర్ల వెళ్లే రహదారి నిర్మాణానికి టిడిపి హయాంలో నిధులు మంజూరు చేసి 50 శాతం పనులను పూర్తి చేశారన్నారు. వైసిపి ప్రభుత్వం వచ్చిన తరువాత ఆ రోడ్డు పనులను ఏమాత్రం పట్టించుకోలేదని, ఆ దారి గుండా వెళ్లాలంటే వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. టిడిపిని గెలిపిస్తే రహదారులు బాగుపడతాయన్నారు. కార్యక్రమంలో నాయకులు లక్ష్మీనారాయణ, పివి శివప్రసాద్, బోయ రాజు, సుబ్రహ్మణ్యం, వెంకటేశు, డ్రైవర్ కేశప్ప, ఆలకుంట పెద్దన్న, సురేష్, రాహుల్, రవి, సప్లయర్స్ రామ్మోహన్ పాల్గొన్నారు.

జాతీయస్థాయి అబాకస్ పోటీలకు విద్యార్థుల ఎంపిక

కదిరి టౌన్ : ఈ నెల 28వ తేదీ చెన్నైలో జరిగే జాతీయస్థాయి ఓపెన్ అబాకస్ పోటీలకు కదిరి మాక్స్ అబాకాస్ విద్యార్థులు ఎంపికైనట్లు నిర్వాహకులు గీతావాణి తెలిపారు. నిర్వాహకులు మాట్లాడు తూ గడువులోపు ఎవరైతే ఎక్కువ గణిత సమస్యలను ఖచ్చితంగా పరిష్కరిస్తారో వారిని ఛాంపియన్‌గా ప్రకటిస్తారన్నారు. మిగిలిన వారికి ప్రతిభ ఆధారంగా ట్రోఫీ అందజేస్తారని వివరించారు.

ఘనంగా నారా లోకేశ్ జన్మదిన వేడుకలు

ప్రజాశక్తి విలేకరులు : టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ జన్మదినం సందర్భంగా మంగళవారం జిల్లా వ్యాప్తంగా పార్టీ కార్యాలయాల్లో తెలుగుతమ్ముళ్లు కేక్ కట్ చేసి, స్వీట్లు పంచి సంబరాలు చేసుకున్నారు. పలుచోట్ల ఎన్టీఆర్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. పెనుకొండ పట్టణంలోని టిడిపి కార్యాలయంలో కేక్ కట్ చేశారు. అలాగే స్వాతంత్ర్య సమరయోధుడు సుభాష్ చంద్రబోస్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. పుట్టపర్తితో పాటు కదిరి, ధర్మవరం, పరిగి, ముదిగుబ్బ, కొత్తచెరువు, అమరాపురం, రొద్దం, మడకశిర, తనకల్లు, గోరంట్లలో కేకులు కట్ చేసి పార్టీ నాయకులు, కార్యకర్తలకు పంచిపెట్టారు.


కేక్ కట్ చేస్తున్న టిడిపి జిల్లా అధ్యక్షులు కాలవ, పార్థసారథి

మారెమ్మ ఆలయంలో చోరీ

కొత్తచెరువు రూరల్ : మండల పరిధిలోని అప్పలకొండపల్లి గ్రామంలో వెలసిన మారెమ్మ ఆలయంలో చోరీ జరిగింది. గ్రామస్తుల వివరాల మేరకు.. ఆలయంలోని అమ్మవారి విగ్రహంపై ఉన్న 5 కిలోల వెండి, 15 గ్రాముల బంగారు ఆభరణాలతో పాటు హుండీలోని సుమారు రూ. 15 వేల నగదును గుర్తుతెలియని వ్యక్తులు ఎత్తుకెళ్లారు. అర్చకులు ఉదయాన్నే ఆలయం వద్దకు వెళ్లగా తలుపులు తెరిచి ఉండడం గమనించి గ్రామస్తులు, పోలీసులకు సమాచారం ఇచ్చారు. కొత్తచెరువు పోలీసులు సంఘటనా స్థలానికి చేరకుని పరిశీలించి కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

ఒకే రాత్రి 40 బోర్లలో వైరు..

గుడిబండ : మండల వ్యాప్తంగా వ్యవసాయ బోర్లకు అమర్చిన దాదాపు 40 బోర్లలో సోమవారం రాత్రి గుర్తుతెలియని వ్యక్తులు వైరు ఎత్తుకెళ్లారని బాధిత రైతులు వాపోతున్నారు. ఇటీవల మడకశిర మండలంలో 40 బోర్లకుపైగా స్టార్టర్లు, వైర్లు చోరీకి గురైనట్లు బాధిత రైతులు పోలీసులకు ఫిర్యాదు చేసిన విషయం తెలిసిందే. గుడిబండ మండలంలో కూడా ఒకే రాత్రి దాదాపు 40 బోర్లలో వైర్లను కత్తిరించి ఎత్తుకెళ్లడం పట్ల రైతులు లబోదిబోమంటున్నారు. ఇకనైనా పోలీసు అధికారుల స్పందించి దొంగల ముఠాను పట్టుకుని, వైరును రికవరీ చేయించాలని రైతులు కోరుతున్నారు.


వాహనదారులకు అవగాహన కల్పిస్తున్న సిఐ, ఆర్టీవో

రోడ్డు నిబంధనలు పాటించాలి

ధర్మవరం టౌన్ : ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రత నియమ నిబంధనను పాటించాలని వన్ టౌన్ సిఐ సుబ్రహ్మణ్యం, ఆర్టీవో వరప్రసాదరావు సూచించారు. రోడ్డు భద్రతపై మంగళవారం వారు పట్టణంలోని పలు కూడళ్లలో ప్రజలు, వాహనదారులకు అవగాహన కల్పించారు. అలాగే రోడ్డు అవేర్‌నెస్ కరపత్రాలను పంపిణీ చేశారు.

25న జయహో బిసి

పరిగి : ఈ నెల 25వ తేదీ స్థానిక బీరలింగేశ్వరస్వామి కళ్యాణ మండపం వద్ద నిర్వహిస్తున్న మండల స్థాయి 'జయహో బిసి' కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని టిడిపి మండల కన్వీనర్ లక్ష్మిరెడ్డి పిలుపునిచ్చారు.

'పురం' ఎంపి సీటు వాల్మీకులకు కేటాయించాలి

పరిగి : హిందూపురం పార్లమెంట్ టిడిపి స్థానాన్ని వాల్మీకులకు కేటాయించాలని టిడిపి మండల వాల్మీకి నాయకులు కోరారు. పరిగిలో మంగళవారం వారు విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ జిల్లాలో వాల్మీకుల ఓటు బ్యాంకు 3 లక్షల పైబడి ఉందన్నారు. ఇప్పటి వరకూ తమను ఓటు బ్యాంకుగానే చూస్తున్నారని రానున్న ఎన్నికల్లో హిందూపురం పార్లమెంట్ స్థానాన్ని కేటాయించాలని, సమిష్టిగా పని చేసి అభ్యర్థి విజయానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు.

నేతాజీకి ఘన నివాళి

ముదిగుబ్బ : స్వాతంత్ర్య సమరయోధుడు నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి సందర్భంగా మంగళవారం స్థానిక బస్ షెల్టర్‌లో నేతాజీ చిత్రపటాన్ని ఉంచి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కేక్ కట్ చేసి అందరికీ పంచిపెట్టారు. వారు మాట్లాడుతూ దేశం కోసం నేతాజీ చేసిన సేవలు మరువలేనివని, స్వాతంత్ర్య ఉద్యమాన్ని ముందుండి నడిపిన నేత అని, యువత నేతాజీని ఆదర్శంగా తీసుకోవాలన్నా రు. కార్యక్రమంలో ఎఐఎఫ్‌బి నాయకులు రమణగోగుల, చంద్రశేఖర్, మస్తాన్‌వలి, పరమేష్, నాయకులు పాల్గొన్నారు.

అంబేద్కర్ విగ్రహ ఏర్పాటుకు విరాళం

అమరాపురం : అమరాపురంలో ఏర్పాటు చేస్తున్న డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహ ఏర్పాటుకు మంగళవారం మండల పరిధిలోని హేమావతి గ్రామ పంచాయతీ సర్పంచి తిప్పే స్వామి రూ. 5వేలను కమిటీ సభ్యులకు అందజేశారు. ఆయన మాట్లాడుతూ అంబేద్కర్ ఆశయ సాధనకు మనమంతా కలిసికట్టుగా కృషి చేయాలని కోరారు.

విద్యార్థుల శ్రమదానం.. మట్టి వేసి గుంతలు పూడ్చివేత

రొద్దం : మండల పరిధిలోని చిన్నకోడిపల్లి గ్రామం నుంచి రొద్దం వరకూ దాదాపు 4 కి.మీ. మేర రహదారి గుంతలమయమైంది. అక్కడక్కడ మోకాలి లోతు గుంతలు ఏర్పడ్డాయి. దీంతో పాఠశాలలకు వెళ్లే విద్యార్థులు నిత్యం తీవ్ర ఇబ్బందులు పడేవారు. మంగళవారం విద్యార్థులు పెద్ద పెద్ద మట్టి పెళ్లలు తీసుకొచ్చి గుంతల్లో వేశారు. దీంతో స్పందించిన కొందరు గ్రామస్తులు గ్రామానికి ఏ పార్టీ శాశ్వత రోడ్డు ఏర్పాటు చేస్తే ఆ పార్టీకి ఎన్నికల్లో ఓటు వేస్తామని తెలిపారు.


గుంతలు పూడుస్తున్న విద్యార్థులు

పట్టు రైతులను ఆదుకోకపోతే ప్రభుత్వ పతనం తప్పదు

ప్రజాశక్తి-హిందూపురం

రాష్ట్ర వ్యాప్తంగా పట్టు రైతులకు ఇన్సెంటివ్ ఇచ్చి ఆదుకోకపోతే జగన్ ప్రభుత్వం రైతుల ఆగ్రహానికి బలికాక తప్పదని పట్టు రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు ధనాపురం వెంకట్రామిరెడ్డి హెచ్చ రించారు. బకాయి ఇన్సెంటివ్ విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ పట్టు రైతు సంఘం ఆధ్వర్యంలో చేపట్టిన ఆందోళన 7వ రోజుకు చేరింది. పట్టు రైతులు మంగళవారం మార్కెట్ ఎదురుగా ఉన్న రహదారిపై కూర్చుని పట్టుగూళ్లను చూపిస్తూ ఆందోళన చేపట్టారు. ధనాపురం వెంకటరమిరెడ్డి, ఒపిడిఆర్ రాష్ట్ర అధ్యక్షులు శ్రీనివాసులు మాట్లాడు తూ మల్బరీ రైతులను వైసిపి ప్రభుత్వం విస్మరిం చిందన్నారు. ఇన్సెంటివ్ విడుదల చేసేంత వరకూ మార్కెట్‌ల బంద్‌ను కొనసాగిస్తుమన్నారు. కార్యక్రమంలో పట్టు రైతు సంఘం నాయకులు సిద్ధారెడ్డి, జయరామిరెడ్డి, సోమకుమార్, హనుమంతరెడ్డి, రీలర్లు ముస్తఫా, అన్సార్, ఖలీల్, ప్రజాసంఘాల నాయకులు, పట్టు రైతులు, రీలర్లు పాల్గొన్నారు.


హిందూపురంలో పట్టుతో రోడ్డుపై బైఠాయించిన రైతులు

పట్టు రైతులు, రీలర్లపై సర్కారు నిరంకుశ వైఖరి

ధర్మవరం టౌన్ : రాష్ట్ర ప్రభుత్వం పట్టు రైతులు, రీలర్ల పట్ల నిరంకుశ ధోరణిలో వ్యవహరిస్తోందని మాజీ ఎమ్మెల్యే గోనుగుంట్ల అనుచరులు పండిపడ్డారు. ఐదేళ్లుగా పెండింగ్‌లో ఉన్న ఇన్సెంటివ్ బకాయిలు వెంటనే చెల్లించాలని డిమాండ్ చేస్తూ స్థానిక సిరికల్చర్ కార్యాలయం వద్ద పట్టు రైతులు, రీలర్లు చేపట్టిన సమ్మె 7వ రోజుకు చేరకుంది. వీరికి మంగళవారం గోనుగుంట్ల అనుచరులు డిష్ రాజు, చిగిచెర్ల అరవింద రెడ్డి, దుస్సా క్రిష్ణ, తుంపర్తి పరమేశ్, బోడగల గిరిధర్, నబి రసూల్, రాప్తాటి రాము సంఘీబావం ప్రకటించారు. వారు మాటాడుతూ వైసిపి ప్రభుత్వం ఇన్సెంటివ్ బకాయిలు ఇవ్వకుండా పట్టు రైతులను దగా చేస్తోంద న్నారు. కార్యక్రమంలో పట్టు రైతు సంఘం నాయకులు చంద్రశేఖర్‌రెడ్డి, శ్రీనివాసరెడ్డి, అచ్యుత్, సుబ్రమణ్యం, మహమ్మద్ పాల్గొన్నారు.

విద్యార్థులు సేవాభావం అలవర్చుకోవాలి

ప్రజాశక్తి-హిందూపురం

విద్యార్థులు చదువుతో పాటు సేవాభావం అలవర్చుకొని ముందుకు సాగాలని వక్తలు సూచించా రు. పట్టణంలోని సప్తగిరి జూనియర్ కళాశాలలో నిర్వహించిన ఎన్ఎస్ఎస్ ప్రత్యేక క్యాంపు మంగళ వారం ముగిసింది. ఏడు రోజులపాటు సేవా మందిరంలోని అంధుల పాఠశాల ఆవరణాన్ని పరిశుభ్రం చేయడంతో పాటు చుట్టుపక్కల ప్రజలకు పచ్చదనం పరిశుభ్రతపై అవగాహన కార్యక్రమాలు నిర్వహిం చారు. ముగింపు సభను అంధుల పాఠశాలలో ప్రిన్సిపల్ అబ్దుల్ కరీం అధ్యక్షతన నిర్వహించా రు. సప్తగిరి కళాశాల ప్రిన్సిపల్ ఎస్.మంజునాథ్, సర్పంచి సాకమ్మ, ఎంపీటీసీ మారుతిరెడ్డి మాట్లాడు తూ విద్యార్థులు ఎన్ఎస్ఎస్, ఎన్‌సిసి లాంటి వాటిలో చేరి విద్యార్థి దశ నుంచే సామాజిక సేవా కార్యక్రమాల్లో పాల్గొనాలన్నారు. కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ పిఒలు ప్రకాష్, నాగేందర్‌రెడ్డి, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ప్రిన్సిపల్


టిడిపిలో చేరిన వారికి కండువా వేస్తున్న గుండుమల

టిడిపిలో పలువురు చేరిక

మడకశిర : మండల పరిధిలోని సి.చాపర్లపల్లి గ్రామానికి చెందిన బాలకృష్ణ, పట్టణానికి చెందిన వైసిపి యువ నాయకులు కోర్టు అటెండర్ హనుమంతరాయప్ప, నాగరాజు, వారి అనుచరులు మంగళవారం వైసిపికి రాజీనామా చేసి టిడిపిలో చేరారు. వారికి నియోజకవర్గ టిడిపి ఇన్‌ఛార్జి గుండుమల తిప్పేస్వామి టిడిపి కండువా వేసి సాదరంగా ఆహ్వానించారు. కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ శ్రీనివాస్‌మూర్తి , మైనారిటీ జిల్లా అధ్యక్షుడు భక్తర్, మండల కన్వీనర్ లక్ష్మీ నారాయణ, కౌన్సిలర్లు ఉమా శంకర్, కల్లుమర్రి సర్పంచి నాగరాజు, మారుతిరెడ్డి, కృష్ణమూర్తి, మల్లికార్జున, రామకృష్ణ, వెంకటాద్రి, నరసింహారెడ్డి, పుల్లయ్యచౌదరి, తిమ్మరాజు పాల్గొన్నారు.

నేడు డ్రైవర్ల అభినందన సభ : డిపిటిఒ

పుట్టపర్తి క్రైమ్ : డ్రైవర్స్ డే పురస్కరించుకొని బుధవారం జిల్లా వ్యాప్తంగా అన్ని డిపోల్లోని బస్‌స్టేషన్లలో డ్రైవర్ల అభినందన సభలు నిర్వహించాలని ఆర్టీసీ జిల్లా ప్రజా రవాణా శాఖ అధికారి మధుసూదన్ తెలిపారు. ఈ మేరకు మంగళవారం ఆయన పట్టణంలోని తన కార్యాలయంలో డ్రైవర్స్ డేకి సంబంధించిన బ్యానర్లను విడుదల చేశారు. అలాగే డిపోల మేనేజర్లతో సమీక్ష జరిపి సూచనలు సలహాలు ఇచ్చారు. కార్యక్రమంలో పుట్టపర్తి డిపో మేనేజర్ ఇనయతుల్లా, వివిధ డిపోల మేనేజర్లు, సూపర్వైజర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

సిఎం జగన్‌ను కలిసిన ఈరలక్కప్ప

మడకశిర : అనంతపురం జిల్లా ఉరవకొండ పర్యటన సందర్భంగా మడకశిర నియోజకవర్గ వైసిపి నూతన సమన్వయకర్త ఈరలక్కప్ప మంగళవారం సిఎం జగన్‌ను కలిశారు. సమన్వయకర్తగా నియమించినం దుకు జగన్‌కు కృతజ్ఞతలు తెలిపారు. రాబోయే ఎన్నికల్లో మడకశిరలో విజయదుందుభి మోగించి బహుమతిగా ఇస్తామని తెలిపారు. ఆయన ఇప్పటికే నియోజకవర్గ వ్యాప్తంగా ఐదు మండలాల్లోని వైసిపి ముఖ్య నాయకులను కలిసి సహాయ సహకారాలు అందించాలని కోరారు.

నాడు-నేడు పనుల పరిశీలన

లేపాక్షి : స్థానిక నీలం సంజీవ్‌రెడ్డి ఒరింటల్ పాఠశాల, వివేకానంద జిల్లా పరిషత్ పాఠశాలలను మంగళవారం డివైఇఒ రంగస్వామి సందర్శించి నాడు-నేడు పనులను, పాఠశాలలో జరుగుతున్న యఫ్ఎ-3 పరీక్షలను తనిఖీ చేశారు. తరగతి గదులు లేక విద్యార్థులు ఇబ్బంది పడతారని, కావున నాడు-నేడు పనులను వేగవంతంగా చేయాలని ఆదేశించారు. ఆయన వెంట ఎంఇఒ నాగరాజునాయక్, కుళ్లాయప్ప, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

రోడ్ల మరమ్మతులు చేయాలని వినతి

ప్రజాశక్తి-ధర్మవరం టౌన్

పట్టణంలో రహదారులు చాలా అధ్వానంగా మారాయని, ఆర్అండ్‌బి అధికారులు వెంటనే మరమ్మతులు చేపట్టాలని మాజీ ఎమ్మెల్యే గోనుగుంట్ల సూర్యనారాయణ అనుచరులు విజ్ఞప్తి చేశారు. సంబంధిత ఇంజినీర్లు అందుబాటులో లేకపోవడంతో మంగళవారం కార్యాలయంలో మరో అధికారి శేషన్నకు వినతిపత్రం అందజేశారు. త్వరగా రోడ్ల మరమ్మతులు చేయనిచో పట్టణ ప్రజల అభిప్రాయాలు సేకరించి, వారి అభీష్టం మేరకు భవిష్యత్తు ప్రణాళికను రూపొందిస్తామన్నారు. పట్టణంలో గుంతలమయమైన రోడ్లు గుడ్ మార్నింగ్ ఎమ్మెల్యేకి కనిపించలేదా అని ఎద్దేవా చేశారు. కార్యక్రమంలో నాయకులు డిష్ రాజు, చిగిచెర్ల అరవిందరెడ్డి, తుంపర్తి పరమేశ్, గొట్లూరు చంద్ర, దుస్సా క్రిష్ణ, బోడగల గిరిధర్, నబిరసూల్, నారాయణస్వామియాదవ్, రాప్తాటి రాము, ఏలుకుంట్ల లక్ష్మీనారాయణ, గంధమనేని నారాయణస్వామి, రాజశేఖర్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

లెక్కలు అడిగితే దాడులు చేస్తారా?

హిందూపురం : పట్టణంలోని వాల్మీకి సంఘం నాయకులను లెక్కలు అడిగితే తమపై దాడులకు దిగుతున్నారని పలువురు ఆ సంఘం నాయకులు వాపోయారు. వారు మంగళవారం పట్టణంలోని ప్రెస్ క్లబ్‌లో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. పట్టణంలో నిర్మిస్తున్న మహర్షి వాల్మీకి ఆలయ నిర్మాణం 9 ఏళ్లయినా యథాస్థితిలో ఉండగా తాము పూర్తి చేశామన్నారు. నిర్మాణం పూర్తయినా ఆలయాన్ని ప్రారంభించడంలో సంఘం నాయకులు రాజకీయం చేస్తున్నారని మండిపడ్డారు. సంఘంలో రాజకీ యం చేయకుండా వాల్మీకులంద రూ ఐక్యంగా కలిసి రావాలని పిలుపునిచ్చారు. సమావేశంలో సంఘం గౌరవాధ్యక్షులు వినయ్‌కృష్ణ, అధ్యక్షుడు రామకృష్ణ, కోశాధికారి బిఎన్ మూర్తి, విజయ్‌కుమార్, కాలవ రాము, చెన్నప్ప, వెంకటరమణ, లక్ష్మీనారాయణ, చంద్ర, వెంకటేష్ కొండా, హనుమంతప్ప పాల్గొన్నారు.

చంద్రగిరిలో ఉచిత న్యాయ సేవా సదస్సు

పెనుకొండ : మండల పరిధిలోని చంద్రగిరి గ్రామంలో మంగళవారం టింబక్టివ్ కలెక్టివ్ ఆర్థిక సహకారంతో దుర్గాశక్తి సొసైటీ ఆధ్వర్యంలో ఉచిత న్యాయ సేవా సదస్సు నిర్వహించారు. సొసైటీ అధ్యక్షురాలు లక్ష్మమ్మ నేతృత్వంలో అక్షరాస్యత, బాల్యవివాహాలు, మహిళ నిర్ణయాధికారం, డబ్బు, ఆరోగ్యం, తదితర విషయాలపై అవగాహన కల్పించారు. సొసైటీ పాలకవర్గం, సిబ్బంది బాల్య వివాహం వల్ల కలిగే అనార్థాలను నాటిక రూపంలో ప్రదర్శించారు. కార్యక్రమంలో సొసైటీ ప్రధాన కార్యనిర్వహణ అధికారి కవిత, మహాశక్తి ప్రోగ్రామ్ మేనేజర్ సుకన్య, అసోసియేట్ గౌరీ, సిఇఒ రమీజ, అశ్వని, దుర్గాశక్తి పాలకవర్గం పాల్గొన్నారు.

కిడ్నీ బాధితుడికి ఎమ్మెల్యే బాలయ్య ఆర్థికసాయం

హిందూపురం : పట్టణంలోని అంబేద్కర్ నగర్‌కు చెందిన తింగళూరు గంగాధర్ కుమారుడు 9 ఏళ్ల తింగళూరు తారకరామ్ కిడ్నీ వ్యాధితో బాధపడుతున్నాడు. ఈ విషయాన్ని తల్లిదండ్రులు 27వ వార్డు సమీక్ష సమావేశంలో ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ దృష్టికి తీసుకెళ్లారు. స్పందించిన బాలయ్య రూ. 25 వేలు ఇవ్వడంతో నగదును నాయకులు మంగళవారం పార్టీ కార్యాలయంలో బాలుడి తల్లిదండ్రులకు అందజేశారు. కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు డిఇ.రమేష్‌కుమార్, శశికళ, జయసింహా, రవి, నాగార్జున పాల్గొన్నారు.

రామాలయ పునర్నిర్మాణానికి రూ. 2 లక్షలు విరాళం

బుక్కపట్నం : బుక్కపట్నంలో అతి పురాతన రామాలయం పునర్నిర్మాణం జరుగుతుండడంతో బెంగళూరుకు చెందిన దాతలు కిరణ్, లక్ష్మీకాంత్, ఉమేష్, నీలకంఠ రూ. 2 లక్షలను ఆలయ కమిటీ ఛైర్మన్ కెంపరాజు రాజశేఖర్ గౌడ్‌కు అందజేశారు. ఛైర్మన్ మాట్లాడుతూ ఆలయం పునర్నిర్మాణంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని కోరారు.